epaper.tcnewsdaily.com
www.tcnewsdaily.com

# తెలంగాణ చౌరస్తా

వాయిస్ ఆఫ్ డెమోక్రసీ

సంపుటి: 01
సంచిక:22

24 క్యారెట్లు 101,215.00 | కిలో వెండి 1,20,647.00 | tcnewsdaily | 15.08.2025 శుక్రవారం, హైదరాబాద్

పాఠకులకు, ప్రకటనకర్తలకు
ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
గడ్డం శ్యామ్, ఎడిటర్




# రాష్ట్రాన్ని వదలని వాన

## పలుజిల్లాల్లో కుండపోత వర్షాలు

- అలుగు పోసిన చెరువులు
- నీటమునిగిన పంటలు
- లోతట్టు ప్రాంతాలు వరద ముంపులో
- బాధితులను పునరావాస కేంద్రాలకు
- వాగులు ఉప్పొంగి రాకపోకలకు బంద్
- కొమురం భీం ప్రాజెక్టులో భారీ వరద
- ప్రాజెక్టు ఐదు గేట్లు ఎత్తిన అధికారులు
- సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం
- బండ్లవాగులో ఆశా వర్కర్ ఇర్ప లక్ష్మి గల్లంతై మృతి
- ముంపు బాధితులతో మాట్లాడిన ఎమ్మెల్యేలు, అధికారులు

*రాష్ట్రంలోని పలుజిల్లాలు కుండపోత వర్షా లకు అతలాకుతలమయ్యాయి. వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. చెరువులు అలుగు పారుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు ఇంకా వరద ముంపులోనే ఉన్నాయి. ప్రభావం ఎక్కువగా ఉన్నచోట్ల బాధితులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. వరద తీవ్రత దృష్ట్యా అధికారులు సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టారు. వారం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షా లకు ఉమ్మడి నల్గొండ జిల్లా వణికిపోతోంది. సూర్యాపేట జిల్లాలో చెరువులు ఉప్పొంగి సమీప గ్రామాల ప్రజలను ముంచెత్తుతున్నాయి.*



**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

వరద ప్రభావ తీవ్రత కోదాడలో ఎక్కువగా కనిపిస్తోంది. షిర్డీ సాయి నగర్, తులసీ నగర్, గణేశ్‌నగర్, నయా నగర్ కాలనీలను వరద చుట్టుముట్టింది. ప్రజలను అక్కడి నుంచి సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించారు. పెద్ద చెరువు ఉగ్రరూపం దాల్చడంతో అనంతగిరికోదాడ ప్రధాన రహదారి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మోతె మండలం ఉర్లుగొండ వద్ద పాలేరు మహోగ్రరూపం దాల్చి ప్రవహిస్తోంది. ఫలితంగా సమీప గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. నడిగూడెం మండలంలోని చౌదరిచెరువు మత్తడి దూకడంతో వరద లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి చేరుతోంది. నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకి వాగుల్లో ప్రవాహం పెరిగింది. మిర్యాలగూడలోని రంగన్న కాలనీ, విద్యానగర్ కాలనీలలో రోడ్లపై వరద చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వేములపల్లి మండలం లక్ష్మీదేవి గూడెం వద్ద వాగు పొంగడం వల్ల సూర్యాపేట భీమారం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. శెట్టిపాలెం వద్ద చిత్రపరకవాగు ఉద్ధృతితో తుంగపాడు, అడవిదేవులపల్లి రామన్నపేటలో కొంత మేర పొలాలు ముంపునకు గురయ్యాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాను సైతం వరద వీడలేదు. ముంపునకు గురైన ప్రాంతాల్లో అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం లక్ష్మిపురం వద్ద బండ్లవాగులో ఆశా వర్కర్ ఇర్ప లక్ష్మి గల్లంతై

6లో



## వర్ష ప్రభావిత సహాయం

### జిల్లాకో కోటి రూపాయలు

- తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం
- రాష్ట్రంలో కుండపోత వానలు
- లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి
- రానున్న మూడు రోజులు భారీ వర్షాలు
- మంత్రి పొంగులేటి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

2లో



## ఆపరేషన్ సిందూర్ చరిత్ర సృష్టించింది

- ఆ పోరాటం చరిత్రలో నిలిచిపోతుంది
- మనల్ని విభజించాలని అనుకునే దీటైన జవాబు
- పహల్గాంలో ఉగ్రదాడి పిరికిపంద చర్య
- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:**

స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని

2లో

## ఓట్ అధికార్ యాత్ర

- ఓటర్ల జాబితాలో లోపాలపై రాహుల్ యాత్ర
- దేశ ప్రజాస్వామ్యాన్ని రక్షించే పోరాటం
- ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రణాళికలు
- ఆగస్టు 17 నుంచి యాత్ర ప్రారంభం
- సెప్టెంబర్ 1న పట్నాలో ముగింపు
- ఓటు దొంగలు, అధికారాన్ని వదులుకోండని ర్యాలీలు

**తెలంగాణ చౌరస్తా నేషనల్ బ్యూరో:**

ఓటర్ల జాబితాలో లోపాలపై ఈసీ, అధికార బీజేపీపై విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరింత దూకుడు పెంచారు. బిహార్‌లో 'ఓట్ అధికార్ యాత్ర'ను చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఓటర్ల జాబితాల సవరణ,

2లో





## రాష్ట్రవ్యాప్తంగా మువ్వన్నెల జెండా రెపరెపలు

- నేడు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- గోల్కొండ కోటలో పతాకాన్ని ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- అసెంబ్లీ, మండలితో పాటు వివిధ పార్టీల కార్యాలయాల్లో వేడుకలు

2లో



2లో

**మన ఊరు – మన బడి**

## నిధులు విడుదల చేయండి

- సీఎం రేవంత్‌కు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ లేఖ
- సివిల్ పనులకు పెండింగ్ బిల్లులు రూ.361.350 కోట్లు

## ఓటు చోరీ పై బిగ్ ఫైట్

- రాయబరేలీలోనే 2 లక్షల ఓట్ల అవకతవకలు
- వాయనాడ్ లోక్ సభ స్థానంపై అనుమానం
- మేమూ ఎంక్వైయిరీ చేశాం
- రాహుల్ రాజీనామా చేసి బ్యాలెట్ ఎన్నికకు సిద్ధమా
- బీజేపీ ఎంపీ రఘునందన్ రావు



**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

దేశ రాజకీయాల్లో ఓటు చోరీపై హోరాహోరీ ఫైట్ నడుస్తోంది. బీజేపీతో కలిసి ఎన్నికల కమిషన్ ఓటు చోరీకు పాల్పడుతోందని లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు ఒక్క సారిగా అలజడి రేపగా ఈ ఆరోపణలకు కట్టుబడి డిక్లరేషన్ ఇస్తారా అంటూ ఈసీ కౌంటర్ ఇస్తోంది. రాహుల్ వర్సెస్ ఈసీ మధ్య బిగ్ ఫైట్ నడుస్తున్న ఈ క్రమంలో తాజాగా బీజేపీ చేసిన ఆరోపణలు

2లో

## అసమర్థ పాలనతోనే ఆర్థిక సంక్షోభం

- రెండు నెలలగా ద్రవ్యోల్బణం మైనస్
- రేవంత్ అస్తవ్యస్త ఆర్థిక విధానాలే కారణం
- వ్యాపార, వాణిజ్య రంగాలన్నీ స్తంభన
- ఆచరణ సాధ్యం కాని హామీలతో
- ప్రజలకు ఆశలు చూపించి మోసం
- టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

వరుసగా రెండు నెలల పాటు తెలంగాణ ద్రవ్యోల్బణం మైనస్‌లోకి పోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనానికి స్పష్టమైన నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదేండ్ల పాటు దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం, కేవలం

2లో



## రాష్ట్రవ్యాప్తంగా ముువ్వన్నెల

# జెండా రెపరెపలు

- నేడు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- అసెంబ్లీ, మండలితో పాటు వివిధ పార్టీల కార్యాలయాల్లో వేడుకలు

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్రం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. శుక్రవారం వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడనుంది. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కలెక్టరేట్లలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. వేడుకల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఉదయం 9 గంటలకు గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. అనంతరం ఆయన రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. శాసనమండలిలో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. సచివాలయంలో జరిగే వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరవుతారు. కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షులు బి.మహేశ్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయమైన తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద జరిగే వేడుకల్లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. అక్కడే ఆయన జాతీయ జెండాను ఎగురవేసి ప్రసంగిస్తారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో మఖ్దూంభవన్‌లో ఆ పార్టీ నేత చాడ వెంకటరెడ్డి, టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. ఇప్పటికే జిల్లాల్లో జరిగే వేడుకలకు హాజరయ్యే మంత్రులు, అతిథులు, ప్రజా ప్రతినిధుల పేర్లను వెల్లడిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు జీవో జారీ చేసిన సంగతి తెలిసిందే. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు రాజ్‌భవన్‌లో ఎట్ హోం నిర్వహిస్తున్నారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. మంత్రులు, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

## వర్ష ప్రభావిత

# సహాయం

**తెలంగాణ చౌరస్తా, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు రూ.కోటి రూపాయలు విడుదల చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో ప్రస్తుతం కుండపోత వానలు కురుస్తోన్న సంగతి తెలిసిందే. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని చెరువులు, నదులు, కాలువలు పొంగి పొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. వరదల వల్ల అనేక ప్రాంతాల్లో రోడ్డు మార్గాలు దెబ్బతిన్నాయి. మరో మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా కుండపోత వానలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించడంతో తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో.. సహాయక చర్యల నిమిత్తం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేసింది.తెలంగాణ వ్యాప్తంగా కురుస్తోన్న కుండపోత వానల నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం నాడు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఎస్ కె.రామకృష్ణారావుతో పాటు జిల్లా కలెక్టర్లు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఆయా జిల్లాలోని పరిస్థితిపై కలెక్టర్లను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. అలానే ముంపు, లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ,సహాయక చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. కీలక ఆదేశాలు జారీ చేశారు.మరో మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించిన నేపథ్యంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి సూచించారు. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయలు విడుదల చేశామని తెలిపారు. నగరంలో అన్ని జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, మున్సిపల్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అలానే అధికారుల సెలవులు రద్దు చేసి.. ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ఓట్ అధికార్ యాత్ర



**తరవాయిభాగం**

ఓటు చోరీకి వ్యతిరేకంగా తాను చేస్తున్న పోరాటాన్ని ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రణాళికలు వేశారు. ఈ క్రమంలో బిహార్లోని ఇండియా కూటమి నాయకులతో కలిసి రాహుల్ గాంధీ ఆగస్టు 17 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'ఓట్ అధికార్ యాత్ర' చేపట్టనున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటించారు.

దేశ ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి పోరాటం వీధుల్లో జరుగుతుందని కేసీ వేణుగోపాల్ తెలిపారు. ఆగస్టు 17 నుంచి లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఇండియా కూటమి నాయకులు బిహార్ అంతటా ఓటు అధికార్ యాత్రను చేపడతారని పేర్కొన్నారు. "ప్రమాదకరమైన ఎస్ఐఆర్, ఓటు చోరీకి వ్యతిరేకంగా యుద్ధాన్ని ప్రజా ఉద్యమంగా మార్చడానికి ఈ యాత్ర. యాత్రకు సన్నాహాలు, జన సమీకరణ వంటి ఏర్పాట్లపై చర్చించేందుకు బుధవారం ససారంలో ఇండియా బ్లాక్ నాయకులను కలిశాను. ఓటు అధికార్ యాత్ర సెప్టెంబర్ 1న పట్నాలోని గాంధీ మైదానంలో జరిగే ర్యాలీతో ముగుస్తుంది" అని కేసీ వేణుగోపాల్ ఎక్స్ పోస్ట్లో పేర్కొన్నారు.

ఓటు చోరీ అనేది తమకు డూ ఆర్ డై సమస్య అని కాంగ్రెస్ పార్టీ మంగళవారం పేర్కొంది. ఆగస్టు 14 సాయంత్రం 'లోక్ తంత్ర బచావో మషాల్ మార్చ్'తో సహా వివిధ కార్యకలాపాల ద్వారా ఓటు చోరీపై తమ గొంతుకను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఒక రోడ్ మ్యాప్ను ప్రకటించింది. పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఇన్ ఛార్జ్ లతో సమావేశం అనంతరం కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఈ ప్రకటన చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఓటు చోరీ, ఎస్ఐఆర్ ను మూడు ముఖ్యమైన కార్యక్రమాలతో ప్రజల్లోకి తీసుకెళ్తుందని హస్తం పార్టీ నాయకుడు కన్హయ్య కుమార్ తెలిపారు. "ఆగస్టు 14న స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రోజు, అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాలలో 'లోక్ తంత్ర బచావో మషాల్ మార్చ్' జరుగుతుంది. ఆగస్టు 22 సెప్టెంబర్ 7 మధ్య అన్ని రాష్ట్ర ప్రధాన కార్యాలయాలలో కాంగ్రెస్ 'ఓట్ చోర్, గద్దీ చోర్' (ఓటు దొంగలు, అధికారాన్ని వదులుకోండి) ర్యాలీలను నిర్వహిస్తుంది. సెప్టెంబర్ 15 అక్టోబర్ 15 మధ్య ప్రజలు తమ ఓటు హక్కును కాపాడుకోవడానికి సంతకాలు చేసే కార్యక్రమానికి చేపడతాం. ఈ కార్యక్రమాలపై ఇండియా కూటమి ఒకే మాటపై ఉంది" అని కన్హయ్య కుమార్ తెలిపారు.

**ఈసీ, బీజేపీపై రాహుల్ ఆరోపణలు**

బిహార్లో ఓటరు జాబితా నుంచి దాదాపు 65 లక్షల మంది ఓటర్లను తొలగించింది ఈసీ. ఈ మేరకు ఇటీవల ముసాయిదాను రిలీజ్ చేసింది. దీంతో ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని విపక్ష పార్టీలు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. ఈ క్రమంలో ఈసీ, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పిస్తున్నారు. స్కాన్ చేసిన ఓటరు జాబితా చిత్రాలను పోస్టు చేయడానికి బదులుగా డిజిటల్ ఓటరు జాబితాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే ఈ పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే పార్లమెంట్ ఉభయసభల్లోనూ బిహార్ లో జరిగిన ఎస్ఐఆర్, ఓటు చోరీ అంశంపై విపక్షాలు ఆందోళనలు చేపట్టాయి. దీంతో పలుమార్లు సభాకార్యక్రమాలు వాయిదాపడ్డాయి.

అలాగే ఎస్ఐఆర్ను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని దిల్లీలో విపక్ష ఎంపీలు పార్లమెంట్ నుంచి ఈసీ ప్రధాన కార్యాలయం వరకు ఇటీవల ర్యాలీగా వెళ్లారు. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ దిల్లీ పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఇండియా కూటమి ఎంపీలు బారికేడ్లు ఎక్కి నిరసన తెలియజేశారు. దీంతో రాహుల్ , ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి బస్సులో తరలించారు పోలీసులు. ఒక్కసారిగా అప్పుడు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది

## మన ఊరు – మన బడి

# నిధులు విడుదల చేయండి

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. మన ఊరు - మన బడి కార్యక్రమంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేయాలని లేఖ ద్వారా సీఎంను గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు. బిల్లులు రాకపోవడంతో పనులు చేసిన కాంట్రాక్టర్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తనని కలిసి వారి పరిస్థితిని వివరించుకున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో మన ఊరు మన బడి కార్యక్రమం కింద సివిల్ పనులు పూర్తయ్యాయని, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు దీనిని ధృవీకరించారని, రాష్ట్రం అంతటా మన ఊరుమన బడి కార్యక్రమం కింద పూర్తయిన సివిల్ పనులకు పెండింగ్ బిల్లులు రూ.361.350 కోట్లు ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని ఆయన లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని చిన్న కాంట్రాక్టర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల (స్కూల్ పేరెంట్స్ కమిటీ) అవసరాలను తీర్చడం చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య కాబట్టి, పెండింగ్‌లో ఉన్న రూ.361.350 కోట్ల బిల్లులను విడుదల చేయాలని కోరారు. చిన్న, పేద కాంట్రాక్టర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల సభ్యులు చేతి రుణాలు తీసుకుని ఈ పనులను పూర్తి చేశారని, బిల్లులు రాకపోవడంతో నేడు వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన లేఖలో తెలిపారు. పైన పేర్కొన్న పరిస్థితుల దృష్ట్యా, మన ఊరు మన బడి పథకం కింద రాష్ట్రం అంతటా పూర్తయిన సివిల్ పనులకు సంబంధించిన రూ.361.350 కోట్ల పెండింగ్ బిల్లులను అత్యంత ప్రాధాన్యతతో క్లియర్ చేయాలని ముఖ్యమంత్రిని లేఖ ద్వారా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అభ్యర్థించారు.

# ఓటు చోరీ పై బిగ్ ఫైట్

**తరువాయి భాగం**

సంచలనంగా మారాయి. ఓటర్ లిస్టుపై రాహుల్ గాంధీ మాత్రమే కాదు మేమూ ఎంక్వైయిరీ చేశామని ఇందులో రాహుల్ గాంధీ సొంత నియోజకవర్గం రాయబరేలీలోనే 2 లక్షల ఓట్ల అవకతవకలు జరిగాయని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ఈ విషయంలో తాము రాహుల్ గాంధీ ప్రాతినిధ్యం రద్దు చేయాలని ఈసీని కోరబోతున్నామని హాట్ కామెంట్స్ చేశారు. ఓట్ల చోరీ అంశం దేశ రాజకీయాలను ఓ కుదుపు కుదుపున్న వేళ రాహుల్ ప్రాతినిధ్యం రద్దు కోసం తాము ప్రయత్నిస్తామని బీజేపీ ఎంపీ చెప్పడం రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది.గురువారం నాంపల్లిలోని బీజేపీ స్టేట్ ఆఫీస్ లో మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ఓటు చోరీ పంచాయతీ మొదలయ్యాక రాయబరేలీతో పాటు ప్రతిపక్ష పార్టీలు గెలిచిన కొన్ని స్థానాల్లో మా కార్యకర్తలను డోర్ టు డోర్ పంపి ఎంక్వయిరీ చేశామన్నారు. మా సర్వేలో రాహుల్ గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న రాయబరేలీ ఓటర్ లిస్ట్ లోని 2 లక్షల ఓట్లుపై అనుమానాలు కలిగాయన్నారు. ఇక్కడ 71,977 ఓటర్లు ఫేక్ అడ్రస్ తో ఉన్నారని, లోక్ సభ ఎన్నికలకు ముందు 92,747 మంది బల్క్ గా కొత్తగా ఓటర్లు చేరారన్నారు. 52 వేల ఫేక్ బర్త్ సర్టిఫికెట్ తో ఓటర్లు నమోదు అయినట్లు గుర్తించామన్నారు. ఇక ప్రియాంక గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న వాయనాడ్ లోక్ సభ నియోజకవర్గం ఓటర్ జాబితాపై కూడా మాకు అనుమానాలు ఉన్నాయన్నారు. ఇక్కడ 93,499 మంది ఒక వర్గం వారు ఓటర్లు వేశారన్నారు. బెంగాల్ లో మమతా బెనర్జీ అల్లుడు అభిషేక్ బెనర్జీ ప్రాతినిధ్యం వహిస్తున్న డైమండ్ అర్బర్, అఖిలేశ్ యాదవ్ తో పాటు ఆయన సతీమణి డింపుల్ యాదవ్ ప్రాతినిధ్యం వహించిన ఓటర్ జాబితాపై మాకు అభ్యంతరాలు ఉన్నాయన్నారు. ఆన్ రికార్డుగా బీజేపీ ఎంపీగా ఈ వ్యాఖ్యలు నేను చేస్తున్నానని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఆపరేషన్ సిందూర్ చరిత్ర సృష్టించింది

**తరువాయి భాగం**

అమానుషమైన, పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్' ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. "భారత్ కు చెందిన శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగపడుతుంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చెస్లో ఇంతకు ముందు ఎప్పుడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం 2020' విస్తృత మార్పులను తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గడంతో పాటు ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగు అవుతున్నాయి. సామాజిక సంక్షేమంతో కూడిన సమగ్ర ఆర్థిక వృద్ధి 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే దిశగా భారత్‌ను ముందుకు నడుపుతోంది" అని రాష్ట్రపతి ముర్ము అన్నారు. మరోవైపు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతినుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగం ఆలోచనాత్మకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశ సమష్టి పురోగతిని, రాబోయే అవకాశాలను ప్రధానంగా ప్రస్తావించారని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుచేశారని తెలిపారు. అదేవిధంగా దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారని ప్రధాని మోదీ ఎక్స్‌లో రాసుకొచ్చారు.

# అసమర్థ పాలనతోనే ఆర్థిక సంక్షోభం

**తరువాయి భాగం**

ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో ఆర్థికంగా చితికిపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే తెలంగాణకు ఈ దుస్థితి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా జూన్, జులై నెలల్లో ద్రవ్యోల్బణం మైనస్‌లో నమోదైందన్నారు. జులైలో రాష్ట్ర ద్రవ్యోల్బణం 0.44శాతం ఉండగా, జాతీయ సగటు +2.10శాతంగా ఉందని గుర్తు చేశారు. జూన్‌లో రాష్ట్రంలో 0.93శాతంగా ఉంటే, దేశవ్యాప్తంగా +1.55శాతంగా ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో డిఫ్లేషన్ (ద్రవ్యోల్బణం తగ్గుదల) మరింత తీవ్రంగా ఉందని కేటీఆర్ తెలిపారు.ద్రవ్యోల్బణం తగ్గడం సానుకూల సంకేతాలు కావన్న ఆయన.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. ప్రజలు అత్యవసరాలకు మాత్రమే ఖర్చు చేస్తున్నారని, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలన్నీ స్తంభించిపోయాయన్నారు. కొత్త ఉద్యోగాల కల్పన లేకపోవడం, ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే ఈ పరిస్థితికి కారణమన్న ఆర్థిక నిపుణుల సూచనలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. ఒకప్పుడు దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ ఇప్పుడు తిరోగమనంలోకి వెళ్లడం బాధాకరమని.. క్లూలెస్ కాంగ్రెస్ పాలనలో శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ నాశనమవుతోందని.. హోప్‌లెస్ గవర్నమెంట్, హోప్‌లెస్ గవర్నెన్స్ అంటూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆశలు చూపించి మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. ఉద్యోగ కల్పనకు సంబంధించి ప్రభుత్వం దగ్గర ఎలాంటి స్పష్టమైన ప్రణాళిక లేదని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఐటీ, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాల్లో దూసుకెళ్లిందని, ఇప్పుడు ఆ రంగాలన్నీ కుదేలయ్యాయని ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం వెంటనే సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి పోకుండా ఉండడానికి తక్షణమే ఆర్థిక సంస్కరణలు, ఉద్యోగ కల్పన కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించాలని సూచించారు. లేకపోతే, తెలంగాణ ఆర్థిక భవిష్యత్తు మరింత దిగజారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం మళ్లీ పురోగతి పథంలో నడవాలంటే, ప్రభుత్వం తన వైఫల్యాలను సరిదిద్దుకోవాలని కేటీఆర్ హితవు పలికారు.





# ఘనంగా స్వర్గీయ గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి వేడుకలు

- పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ, రక్తదాన శిబిరం, అన్నదానం

**పటాన్ చెరు, తెలంగాణ చౌరస్తా :**

పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రథమ కుమారుడు స్వర్గీయ గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి వేడుకలను పటాన్ చెరులో జిఎంఆర్ యువసేన, జివిఆర్ ఫ్రెండ్స్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జివిఆర్ ఫ్రెండ్స్ రక్తదానం నిర్వహించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని ఫ్రీడమ్ పార్క్ ఎదురుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. చిన్న వయసులోనే తండ్రికి తగ్గ తనయుడుగా పటాన్ చెరు నియోజకవర్గ రాజకీయాల్లో, సేవా కార్యక్రమాలలో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప స్ఫూర్తి ప్రదాత విష్ణు అని కొనియాడారు. పటాన్ చెరు పట్టణంతో పాటు పెద్ద కంజర్ల శిరీష ఫౌండేషన్, శాంతినగర్ కాలనీ, ఆల్విన్ కాలనీలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పటాన్ చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక్ రెడ్డి, గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, గూడెం విక్రం రెడ్డి, గూడెం కుటుంబ సభ్యులు, పరమేష్ యాదవ్, భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే మా లక్ష్యం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.16 లక్షల 50 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**పటాన్ చెరు, తెలంగాణ చౌరస్తా :**

నియోజకవర్గ ప్రజల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. గురువారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాలు, పట్టణాలు, డివిజన్లకు సంబంధించిన సంబంధించిన 41 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 16,57,500 రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ వైద్య చికిత్సల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తుందని తెలిపారు. దీని ద్వారా ప్రతి నెల లక్షలాది రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసిలు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.



# మన్నెవాగును పరిశీలించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్

**ధన్వాడ,తెలంగాణ చౌరస్తా:**

నారాయణపేట జిల్లా,ధన్వాడ మండలం పాతపల్లి గ్రామంలోగల మన్నెవాగును మరియు చిన్న వాగును కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు.రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది కాబట్టి స్కూల్ పిల్లలు గానీ, ప్రజలు గానీ వరద ప్రభావం తగ్గేవరకు ఈ వాగులు దాటవద్దని,గ్రామపంచాయతీ సిబ్బందిని కచ్చితంగా ఉండేలా ఆదేశించారు.మాజీ సర్పంచ్ కృష్ణయ్య మాట్లాడుతూ అత్యవసరంగా ఆరు పెద్ద పైపులు లేదా బ్రిడ్జిని నిర్మించాలని కోరారు.రవాణా సౌకర్యం సరిగ్గా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రాములు గౌడ్, పాండు, రవి,రాంచేంద్రి,మల్లప్ప, కృష్ణయ్య,నర్సిములు పాల్గొన్నారు.



# తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**తెలంగాణ చౌరస్తా,వేలేరు :**

వేలేరు మండలం చింతల తండ గ్రామంలోని తీజ్ ఉత్సవాలను నిర్వహించారు ఈ ఉత్సవాలలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా బంజారా యువతులు మరియు మహిళలు తొమ్మిది రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో గోధుమ మొలకల ముట్టను తలపై ఎత్తుకొని బంజారా యువతులు మహిళలు నృత్యం చేస్తూ సందడి చేస్తారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారా గిరిజన యువతులు, మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆనందంగా తీజ్ పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు. ఈ పండుగను ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే తీజ్ పండుగ ఉత్సవాలలో పాల్గొనడం ఆనందంగా ఉంది అని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలను ఇలానే ఆనందంగా ఎప్పటికి జరుపుకోవాలి అని బంజారా మహిళలను కోరారు. ఈ కార్యక్రమానికి స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే మరియు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సార్... నన్ను ఆదుకోండి

**తుంగతుర్తి,తెలంగాణ చౌరస్తా :**



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగు పెల్లి గ్రామానికి చెందిన మురిగందుల వెంకన్న ఈ సీజన్లో కష్టపడి మూడు ఎకరాలు వరి పైరు నాటు పెట్టారు. అకాల కుంభ వృష్టితో, రుద్రమ్మ చెరువు ఉగ్రరూపం దాల్చడంతో, వరద ప్రవాహానికి మూడు ఎకరాలు పూర్తిగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 60 వేలకు పైగా నష్టం జరిగినట్లు తెలిపారు. తక్షణమే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేద రైతుల ప్రయోజనాల దృష్ట్యా, జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో పరిశీలించి, వంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అకాల వర్షంతో గ్రామాల్లో చెరువులు, కుంటలు పొంగిపొర్లి, వందల ఎకరాల్లో రైతులు వరి పంటలు నష్టపోయినట్లు పేర్కొంటున్నారు.



# మానవ హక్కుల ఉపాధ్యక్షుడిగా చాడ రవీందర్ రెడ్డి

**భీమదేవరపల్లి, తెలంగాణ చౌరస్తా :**

దక్షిణ భారతదేశ మానవ హక్కుల సంఘం ఉపాధ్యక్షులుగా చాడ రవీందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన ఆయనను హెచ్ఆర్సీ సంస్థ సౌత్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నుకుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రవీందర్ రెడ్డి, మానవ హక్కుల సంఘం భారతదేశ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో నమోదు చేయబడిందని పేర్కొన్నారు. మానవ హక్కుల రక్షణ, ప్రోత్సాహం, అవినీతి మరియు నేరాల వ్యతిరేక పోరాటంలో సంఘం చురుకుగా పనిచేస్తుందని వివరించారు. వ్యక్తుల హక్కులను కాపాడడంలో, సమాజంలో మానవ హక్కుల ప్రాముఖ్యతను పెంపొందించడంలో తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. సౌత్ ఇండియా ఉపాధ్యక్షుడిగా ఆయన పదవీ కాలం రెండు సంవత్సరాలు కొనసాగనుంది. తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షుడు చెన్నుపాటి శ్రీకాంత్, జాతీయ ఉపాధ్యక్షుడు భేతి తిరుమల్ రావు, రంగు శ్యాంసుందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నిక పట్ల మండల ప్రజలు రవీందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# బీజేపీ రఘుపతి గౌడ్ నూతన గృహప్రవేశం

- పాల్గొన్న పలువురు నేతలు

**నాచారం, తెలంగాణ చౌరస్తా:**

తెలంగాణ రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బొమ్మగాని రఘుపతి గౌడ్ నవనీత గార్ల గృహప్రవేశం వేడుకలలో పలువురు నేతలు పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ చైర్మన్ సరికొండ కర్ణాకర్ గౌడ్, మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేముల కేశవనాదం గౌడ్, హబ్సిగూడ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ కైలాస్పతి గౌడ్ తో పాటు వివిధ పార్టీ నాయకులు వివిధ కాలనీ సంఘాల నేతలు పాల్గొని రఘుపతి గౌడ్ నవనీత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- బీఎస్పీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షుడు కెవి నరసింహ

**మక్తల్, తెలంగాణ చౌరస్తా:**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షుడు కెవి నరసింహ కోరారు.లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉంటూ చెరువులకు, వాగులకు, నదులకు దూరంగా ఉండాలని,చెట్ల కింద సైతం ఉండరాదని సూచించారు. వర్షాల సమయంలో కరెంటు స్తంభాలను ముట్టుకోరాదని,చిన్న పిల్లలను జాగ్రత్త చూసుకోవాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఎక్కడైనా కరెంటు వైర్లు తెగిపడి ఉన్నట్లయితే విద్యుత్ అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని, సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని కెవి నరసింహ కోరారు.

# హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

**పెద్దపల్లి, తెలంగాణ చౌరస్తా:**

మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపూరి క్రాస్ వద్ద వొల్లాల సత్యనారాయణ కు చెందిన లారీ ఢీ కొనడంతో రోడ్డు ప్రమాదంలో పెద్దపల్లి జిల్లా కనగర్తి గ్రామానికి చెందిన వెంకటేష్ అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.సంఘటన స్థలాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య సందర్శించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... గంగాపురి మూల మలుపు వద్ద వరుసగా అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు చనిపోతున్నారని ఈ మూల మలుపు ప్రమాదాలకు నిలయంగా మారి అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో జరిగిన ప్రమాదాల పట్ల ఆనాడు ప్రజాసంఘాలు ఆర్ అండ్ బి అధికారులకు మున్సిపల్ అధికారులకు అనేకమార్లు తెలియజేసినప్పటికీని పట్టించుకోవడంలేదని విమర్శించారు.ఎంతమంది ప్రాణాలు కోల్పోతే కళ్ళు తెరుస్తారని ప్రశ్నించారు.ఈ మూల మలుపు వద్ద



స్పీడ్ బ్రేకర్లు,సిసి కెమెరాలు,ట్రాఫిక్ సిగ్నల్స్,సెంట్రల్ లైటింగ్ ఫౌంటెన్ ఏర్పాటుచేసి హెచ్చరిక బోర్డులు పెట్టి ప్రమాదాలు జరగకుండా నివారించాలని డిమాండ్ చేశారు.మృతి చెందిన యువకుని కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇచ్చి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి తీవ్రంగా గాయాలైన తిప్పని అభిలాష్ కు వైద్యం అందించి ఈ ప్రమాదానికి కారణమైన లారీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కోరారు.



# వర్షా కాల వ్యాధుల నియంత్రణలో ఆరోగ్య శిబిరం

**భీమదేవరపల్లి,తెలంగాణ చౌరస్తా :**

వర్షాకాలం వ్యాప్తి చెందే వ్యాధుల నియంత్రణలో భాగంగా వంగర పిహెచ్సి వైద్య బృందం ఆధ్వర్యంలో రంగయ్యపల్లి, రత్నగిరి, రంగయ్యపల్లె, భీమదేవరపల్లి గ్రామాల్లో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని జ్వరం కేసులను గుర్తించి ఆర్డిటి పరీక్షలు నిర్వహించారు. తదుపరి దోమల పెంపకం నివారణకు డ్రై డే కార్యక్రమాల ప్రాముఖ్యతపై గ్రామస్థులకు వైద్య సిబ్బంది సవివరంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రూబీనా, సూపర్వైజర్ మోహన్, ఏఎన్ఎం స్వరూప, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా ఏసిపి జన్మదిన వేడుకలు

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:**

పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... కాల్వ శ్రీరాంపూర్ ఎస్సైగా పనిచేసిన సమయంలో కాల్వ శ్రీరాంపూర్ మండలానికి ఏనలేని సేవలు అందించారన్నారు.నిరుపేద చెంచులకు ఇండ్లు నిర్మించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోన ఘనత ఏసీపీ గజ్జి కృష్ణ కే దక్కుతుందన్నారు.వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప్పుల కుమార్,మేకల మల్లేష్ యాదవ్,బాలే శివప్రసాద్ శ్రీశైలం,రామచంద్రం,ఎండి ఫకీర్,సురేష్,రమేష్,రాజేష్, సతీష్,రాజబాబు తదితరులు ఉన్నారు.



# విద్యార్థి నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్న సీఎం

- ఏబివిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్

**హనుమకొండ, తెలంగాణ చౌరస్తా:**

విద్యార్థి నిరుద్యోగులకు రాష్ట్రములో సీఎం రేవంత్ రెడ్డి అన్యాయం చేస్తున్నారని ఏభివిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు.కాకతీయ యూనివర్సిటీ గ్రంథాలయం దగ్గర ఏబివిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం మంద నరేష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇస్తామని అన్నారు.ఇప్పటి వరకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగులకు జాబ్ క్యాలెండరు విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడటం చాలా బాధాకరమని మంద నరేష్ అన్నారు.నిరుద్యోగులు గ్రంథాలయాలు చుట్టూ ప్రైవేట్ కోచింగ్ సెంటర్స్ చుట్టూ తిరుగుతు అప్పులు చేసుకొని చదువుతూ ఉద్యోగ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తూన్నారని,అయినా కానీ సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగులను జాబ్ పట్టించుకోకపోవడంతో నిరుద్యోగులు మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని పోరాడుతున్న నిరుద్యోగుల పైన సీఎం కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేయడం జరుగుతుందని, సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, న్యాయంగా పోరాటం చేస్తే కేసులు పెట్టడం చాలా సిగ్గుచేటని తెలంగాణ సీఎం విద్యార్థి నిరుద్యోగులకు అన్యాయం చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు.విద్యార్థులకు ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారన్నారు.ఇప్పటి వరకు విద్యారంగానికి విద్యాశాఖ మంత్రినీ నియమించి విద్యార్థి నిరుద్యోగులకు సీఎం న్యాయం చేయకపోతే విద్యార్థి నిరుద్యోగుల సత్తా ఏంటో స్థానిక ఎలక్షన్స్ లో సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ సమావేశంలో ఏబివిఎస్ఎఫ్ నాయకులు ఇప్ప భరత్, విజయ్,పీటర్,శంకర్, శ్రీనివాస్,సందీప్, నిరుద్యోగులు పాల్గొన్నారు.



# శస్త్రలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**హుజూరాబాద్, తెలంగాణ చౌరస్తా:**

కృష్ణాష్టమి రోజున శ్రీ విష్ణువు ఎనిమిదవ అవతారంగా కృష్ణుడు జన్మించాడని హిందువులు నమ్ముతారని, ఈ పండుగను ఆయన జన్మదినం గా జరుపుకుంటారని కరస్పాండెంట్ వేణుమాదవ్, ప్రిన్సిపాల్ ముంజాల సంగీత తెలిపారు.కృష్ణాష్టమి, భక్తి ,ఆనందం,సాంస్కృతిక సంపదలను పంచుకునే పండుగ అని,ఇది భక్తులకు దేవునితో సంబంధాన్ని బలోపేతం చేసుకోవడానికి, స్నేహం, ప్రేమను పంచుకోవడానికి ఒక అవకాశం అని ,అటువంటి వేడుకను ముందస్తుగా మా పాఠశాలలో ఘనంగా నిర్వహించామని తెలిపారు.చిన్నారులు చిన్నికృష్ణులు, గోపికల వేషధారణలతో ఆట పాటలతో నృత్యాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు పెరుగుబసంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటపాటలతో ఉట్టిని కొట్టారు.ఈ ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# పటాన్ చెరు-దౌల్తాబాద్ రహదారి విస్తరణ పనులు వెంటనే చేపట్టాలి

- సిపిఎం పటాన్ చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం
- నిరాహార దీక్ష 16వ తేదీకి వాయిదా
- సిపిఎం పటాన్ చెరు ఏరియా కమిటీ కార్యదర్శి నాగేశ్వరరావు

**పటాన్ చెరు, తెలంగాణ చౌరస్తా:**

పటాన్ చెరు, దౌల్తాబాద్ వెళ్ళే రహదారి గుంతలమయంతో ప్రయాణం నరకంగా మారిందని, ఈ రహదారి మరమ్మత్తులు, విస్తరణ పనులను వెంటనే చేపట్టాలని సిపిఎం పటాన్ చెరు ఏరియా కమిటీ కార్యదర్శి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రహదారి విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని గురువారం సిపిఎం పటాన్ చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పటాన్ చెరు తహసిల్దార్ రంగారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పటాన్ చెరు, దౌల్తాబాద్ ఆర్ అండ్ బి రహదారి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు నుంచి ఇంద్రేశం వరకు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణం చేయలేని పరిస్థితి ఉందని, ప్రయాణికులు నరకం అంటే ఏమిటో నిత్యం చూస్తున్నారని వాపోయారు. ఈ ప్రాంతం మీదుగా భారీ నుండి అతి భారీ వాహనాలు నిత్యం వెళుతుంటాయన్నారు. స్టోన్ క్రషర్లు, అరబిందో తత్వ వెంచర్లకు పెద్ద ఎత్తున మెటీరియల్ తీసుకెళ్తుంటాయన్నారు.



దీనివలన రోడ్డు పూర్తిగా ధ్వంసం అయి రహదారి అధ్వానంగా మారిందన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పటాన్ చెరు నుంచి ఇంద్రేశం మీదుగా వెళ్లే దౌల్తాబాద్ ఆర్ అండ్ బి రహదారి మరమ్మతులు చేపట్టి విస్తరింప చేయాలని డిమాండ్ చేశారు. రహదారి మరమ్మతులు చేపట్టాలంటూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన నిరాహార దీక్షను భారీ వర్షాలతో ఈనెల 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, శ్యాంబాబు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.




# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

- ప్రభుత్వ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి
- యుఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి

**మంచిర్యాల,తెలంగాణ చౌరస్తా:**

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనాన్ని అందించాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు విద్యార్థులతో కలిసి తిరుపతి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మిట్టపల్లి తిరుపతి మాట్లాడుతూ....రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనాన్ని అందించాలని కోరారు.దీని వాళ్ల ప్రభుత్వ కాలేజీల్లో అడ్మిషన్లు కూడా పెరిగే అవకాశం లేకపోలేదని,మధ్యాహ్నం కొంత మంది విద్యార్థులు భోజనం కోసం వెళ్లి కాలేజీకి రాలేకపోతున్నారని, ఇలాంటి వాళ్లను కూడా కట్టడి చేయొచ్చని ప్రభుత్వానికి సూచించారు.వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ కళాశాలలో వెంటనే మధ్యాహ్న భోజన పథకాన్ని అందించాలని లేని పక్షంలో యుఎస్ఎఫ్ఐ ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ నాయకులు మడప కార్తికేయ,లక్ష్మణ్,లక్షిశర్మ,శ్రీశాంక్, తదితరులు పాల్గొన్నారు.




# కాకతీయ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**కరీంనగర్, తెలంగాణ చౌరస్తా:**

నగరంలోని స్థానిక కట్టరాంపూర్ లో గల కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఎంతో కోలాహలంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ దంపతులు గున్నాల క్రాంతి కుమార్,అర్చన కృష్ణ భగవానుడు చిత్రపటమునకు పూలమాలవేసి జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించారు. శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి వేడుకలకు కిండర్ గార్డెన్ విద్యార్థులు కృష్ణ భగవానుడు, రాధా,గోపికల వేషధారనలతో విచ్చేసి పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి ఉట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యాపక బృందం శ్రీకృష్ణ జన్మాష్టమికి సంబంధించిన వివిధ కథలను పురాణాలను విద్యార్థులకు వివరించారు.విద్యార్థులచే ఏర్పాటు చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్,ప్రిన్సిపల్ అర్చన,వైస్ ప్రిన్సిపల్ సందీప్,అధ్యాపక బృందం,విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం

**జమ్మికుంట, తెలంగాణ చౌరస్తా:**

జమ్మికుంట పట్టణంలో దేశిని కోటి ఆధ్వర్యంలో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వోడితల ప్రణవ్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి మాల వేసుకున్న స్వాములకు భిక్ష పెట్టడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వోడితల ప్రణవ్ బాబు ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ నిరంతరం హుజూరాబాద్ నియోజకవర్గం లో ప్రజా సమస్యలు పట్టించుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను నిరుపేద కుటుంబాలకు చేరేలా చేస్తూ నిరంతరం ప్రజల కోసం అందుబాటులో ఉంటున్నాడని, ఇంచార్జీ మినిస్టర్ కోటాలో నిధులు కూడా తీసుకొచ్చి హుజూరాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేస్తున్నారని,రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులను అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని కోరుతున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ సెల్ రాష్ట్ర కోకన్వీనర్ దొంత రమేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం ,మాజీ కౌన్సిలర్ బొంగోని వీరన్న, పొన్నగంటి సారంగం, దేవస్థాన డైరెక్టర్ మర్రి రామిరెడ్డి, దాడి తిరుపతి,యూత్ కాంగ్రెస్ నాయకుడు పర్లపెల్లి నాగరాజ్,పంజాల అజయ్, దేవునూరి వినయ్,ఆరెల్లి సంపత్,మైస మహేందర్, వినయ్,శివ కృష్ణ,సునీల్ తదితరులు పాల్గొన్నారు.






# ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్లో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి సంబరాలు

**హుజూరాబాద్, తెలంగాణ చౌరస్తా:**


హుజూరాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో ముందస్తుగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ అధినేత అయిన

**డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ....**

చిన్నారులు కృష్ణుడు,గోపికల వేషధారణలో కళకళలాడుతూ వేడుకలకు ఆకర్షణగా నిలిచారని,శ్రీకృష్ణుని బాల్య లీలలు,ధర్మం,నీతి,భక్తి విలువలను విద్యార్థులకు వివరించారు. కృష్ణాష్టమి రోజున శ్రీ విష్ణువు ఎనిమిదవ అవతారంగా కృష్ణుడు జన్మించాడని హిందువులు నమ్ముతారనీ,ఈ పండుగ ఆయన జన్మదిన పురస్కరించుకొని జరుపుకుంటారనీ,కృష్ణాష్టమిని భక్తి,ఆనందం,సాంస్కృతిక పండుగలను పంచుకునే పండుగ అనీ ,ఇది భక్తులకు దేవునితో సంబంధాన్ని బలోపేతం చేసుకోవడానికి, స్నేహం, ప్రేమను పంచుకోవడానికి ఇది ఒక అవకాశమనీ,ఇటువంటి పండుగ ముందస్తుగా ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్లో ఘనంగా జరుపుకోవడం ఎంతో ఆనందం ఇచ్చిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# వరదల్లో ప్రాణనష్టం సంభవించకుండా పట్టిష్ట చర్యలు

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**కరీంనగర్, తెలంగాణ చౌరస్తా:** వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారీ నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ నష్టం,ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.హైదరాబాద్ సచివాలయం నుంచి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యూరియా నిల్వల పై సీఎస్ కే.రామ కృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొనగా ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....2 రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు రాష్ట్రంలోనే కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని అన్నారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయంలో ఆస్తి ,ప్రాణ నష్ట నివారణకు చర్యలు చేపట్టాలన్నారు.వరద పరిస్థితుల పై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని ప్రజలకు ఎక్కడ ఆస్తి నష్టం ,ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు.వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం పూర్తిస్థాయిలో తీసుకోవాలని అన్నారు. సిఎస్ కే.రామ కృష్ణా రావు మాట్లాడుతూ...వాతావరణ శాఖ సూచన ప్రకారం తూర్పు, దక్షిణ ప్రాంతాలలో రెడ్ అలర్ట్ జారీ చేసిందన్నారు.మిగిలిన ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిందన్నారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని,జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎస్ సూచించారు.రైతులకు అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో పెట్టాలని, ఎక్కడ ఎటువంటి లోటు పాట్లు ఉండకుండా చూసుకోవాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాఖడే,లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# భూ సేకరణ వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, తెలంగాణ చౌరస్తా:** కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణం కోసం భూ సేకరణ వేగవంతం చేయాలనీ, సేకరించడంలో ఎదురవుతున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.భారత జాతీయ రహదారి సంస్థ ప్రాజెక్ట్ సంచాలకులు దుర్గాప్రసాద్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, రెవిన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్, రమేష్ బాబులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి భూసేకరణ సమస్యల పై సమావేశం నిర్వహించారు. భూసేకరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలను గురించి చర్చించారు. ఇదివరకే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని త్వరగా స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు.సేకరణ విషయంలో అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి సేకరణకు సహకరించేలా చూడాలని అన్నారు.భూసేకరణలో ఉన్న సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించి జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూమిని భారత జాతీయ రహదారి సంస్థకు స్వాధీనం చేయాలని సూచించారు.ఇందుకు అధికారులకు పలు సూచనలు చేశారు.



# చేయూత పెన్షన్ దారుల సమావేశాన్ని విజయవంతం చేయాలి

- టిఎండిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్

**పటాన్ చెరు, తెలంగాణ చౌరస్తా :** పటాన్‌చెరు నియోజకవర్గస్థాయి చేయూత పెన్షన్ దారుల సమావేశానికి నియోజకవర్గంలోని చేయూత పెన్షన్ దారులు తరలి రావాలని టీఎండిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపతి రవికుమార్ పిలుపునిచ్చారు. యువ చైతన్య ఇస్నాపూర్ దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు కంచిగరి మహేష్ కుమార్ తో కలిసి రవికుమార్ మాట్లాడారు. శుక్రవారం పటాన్‌చెరు నియోజకవర్గస్థాయి చేయూత పింఛను దారుల సమావేశాన్ని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కర్ధనూర్ జెపి కన్వెన్షన్ సెంటర్లో వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని చెప్పారు. నియోజకవర్గంలోని వివిధ రకాల చేయూత పింఛనుదారులు, వికలాంగులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కండర క్షీణత వ్యాధి బాధితుల సంఘం ఉపాధ్యక్షులు సిద్ధప్ప, సోషల్ మీడియా ఇంచార్జ్ మణిరత్నం, తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**కాల్వ శ్రీరాంపూర్, తెలంగాణ చౌరస్తా:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన ఉల్లి శ్రీనివాస్ గౌడ్ మద్యం మత్తులో గడ్డి మందు తాగి ఆత్మహత్య కు పాల్పడగా ఇది గమనించిన కుటుంబ సభ్యులు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన చికిత్స నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.అక్కడ పరిస్థితి మరింత విషమించడంతో కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతునికి



భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# మృతుని కుటుంబానికి ఎస్ బి ఐ లైఫ్ చేయూత

**జమ్మికుంట, తెలంగాణ చౌరస్తా:** ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ లో పాలసీ తీసుకొని దురదృష్టవశాత్తు గుండె పోటుతో మరణించిన జమ్మికుంట మున్సిపాలిటీ బిల్ కలెక్టర్ పూలాల కుమారస్వామి కుటుంబానికి 10 లక్షల బీమా సొమ్మును మృతుని భార్య పూలల సుమలత కి,మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా భీమా చెక్కు అందజేశారు.పూలాల కుమారస్వామి ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ లో స్మార్ట్ స్కాలర్ అనే పాలసీ తీసుకోవడం జరిగింది.ఈ పాలసీకి గాను మూడు సంవత్సరాల ప్రీమియం చెల్లించాడు. గుండెపోటు రావడం వల్ల అతని కుటుంబానికి 10 లక్షల బీమా సొమ్ము వెంటనే అందించారు.అతను కట్టాల్సిన రెండు కిస్తీలను ఎస్బిఐ లైఫ్ కంపెనీ చెల్లిస్తుందని తద్వారా 25 వ సంవత్సరం నాడు పాపకు మెచ్యూరిటీ అమౌంట్ అందుతుందని,భీమా చెక్కు పంపిణీ లో ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ టెరిటరీ మేనేజర్ భీమని రమేష్‌బాబు తెలిపారు. వీరి వెంట లైఫ్ జడల చిరంజీవి,బోగోజు అనిల్ కుమార్,మేకల వేణుగోపాల్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి

**నాచారం, తెలంగాణ చౌరస్తా:** 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నాచారం వైజయంతి థియేటర్ వద్ద పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాల పంపిణి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు కార్యకర్తలు.ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి జాతి ఐక్యతను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, గంధ మల్ల గోపి, యోగేశ్వర్ రెడ్డి, మోరా నరసింహారెడ్డి, క్రాంతి కుమార్, వేణుగోపాల్, సురేందర్ స్వామి, మంజుల వాణి, లక్ష్మారెడ్డి, యాదగిరి, దర్శనలా వెంకటేశ్వర్లు, కరీంమ్, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, సగ్గు యాదగిరి, మరియు ఇతరులు పాల్గొన్నారు.

# వర్షా ల కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

- రాజ్ కుమార్ రెడ్డి

**నారాయణపేట,తెలంగాణ చౌరస్తా:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.రాష్ట్రంతోపాటు నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావొద్దని ,విద్యుత్ స్తంభాలను,కరెంట్ తీగలను ,ట్రాన్స్ ఫార్మర్లను తాకవద్దని,రోడ్డుపై వెళ్లేటప్పుడు మ్యాన్ హోల్స్,డ్రైనేజీని గమనించి వెళ్లాలని సూచించారు. ఉధృతంగా ప్రవహించే చెరువులు,వాగుల వద్దకు వెళ్ళవద్దని, కూలిపోయే



స్థితిలో ఉన్న పాత గోడలను తాకకుండా,పాత ఇళ్లల్లో ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.వర్షం కురుస్తున్నప్పుడు చెట్ల కింద నిలబడటం,కూర్చోవడం చేయవద్దని,వర్షంలో పిల్లలను ఆడుకునేందుకు పంపించొద్దని రాజ్ కుమార్ రెడ్డి కోరారు.

# 16న ఓయూలో కృష్ణాష్టమి వేడుకలు

- యూనివర్సిటీ యాదవ విద్యార్థుల సంఘం

**సికింద్రాబాద్, తెలంగాణ చౌరస్తా :** 16న ఉస్మానియా యూనివర్సిటీ యాదవ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని విద్యార్థి నాయకులు తెలిపారు. గురువారం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కృష్ణాష్టమి వేడుకల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీలోని విద్యార్థినీ, విద్యార్థులు పెద్దయెత్తున పాల్గొని ఈ వేడుకలని విజయవంతం చేయాలని కోరారు.కృష్ణాష్టమి ప్రపంచం వ్యాప్తంగా గణనియమైన ప్రాముఖ్యత ఉందన్నారు. ఇది వారి ప్రాంతీయ మరియు సంస్కృత ఆచారాలను బట్టి విభిన్న రూపాలలో జరుపుకుంటారని అన్నారు.హిందువులు కలిసి ఉపవాసాలు ఉండడటం, పాటలు పాడటం, ప్రత్యేక ఆహారంను కలిసి పంచుకోవడం, మరియు విష్ణు,లేదా కృష్ణ దేవాలయంను సందర్శించుకోవటం ద్వారా జన్మష్టమి జరుపుకుంటారన్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొమ్మనబోయిన సైదులు యాదవ్,జక్కుల మధు యాదవ్, నక్క మధు, వేముల సురేష్, శివార్ల శంకర్, శివ కుమార్ యాదవ్ కార్తీక్ యాదవ్, ఆదర్శ్ యాదవ్, సంతోష్ యాదవ్,శ్రీకాంత్ యాదవ్, శివ శంకర్, గణేష్, శివుడు, శోభన్, అనిల్, ప్రవీణ్ సంతోష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జాగృతి జిల్లా ప్రెసిడెంట్ గా సూరారపు కృష్ణవేణి

**నూతనకల్ తెలంగాణ చౌరస్తా :** తెలంగాణ జాగృతి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలిగా సూరారపు కృష్ణవేణి నియమితులయ్యారు.తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గురువారం కృణవేణి ని సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు గా నియమిస్తున్నట్టు ప్రకటించారు. రాష్ట్ర స్థాయిలో అనుబంధ సంఘాలతో పాటు పలు జిల్లాలకు జిల్లా అధ్యక్షులను కవిత ప్రకటించారు.సూర్యా పేట జిల్లా తుంగతుర్తి నియోజక వర్గం నూతనకల్ కు చెందిన సూరారపు కృష్ణవేణి జాగృతి నూతన అధ్యక్షులుగా నియమితులు కావడం పట్ల జాగృతి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ జాగృతి సూర్యాపేట జిల్లా ప్రెసిడెంట్ గా తనకు అవకాశం



కల్పించిన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని తనకు ఇచ్చిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని జిల్లా ప్రెసిడెంట్ కృష్ణ వేణి తెలిపారు.జిల్లాలో ప్రజా సమస్యల పై రాజీ లేని పోరాటం చేస్తామని తన పై ఉంచిన నమ్మ కం తో బాధ్యత అప్పగించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

**కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని ఆయన అభిమాని పాల్వాయి జగదీష్సిద్దిపేట నుండి కొండగట్టుశ్రీఆంజనేయస్వామి వారి దేవస్థానం వరకు పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. గురువారం ఆయన పాదయాత్ర మాల్యల్ మండలం జగిత్యాల జిల్లా చెప్పియల్ చేరుకున్నట్లు పేర్కొన్నారు. పాల్వాయి జగదీష్ ది సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం వెంకేపల్లి గ్రామం**





## ప్రజాపాలన పేరుతో అప్రజాస్వామ్య పాలన

- అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను విడుదల చేయాలి.
- బీఆర్ఎస్ వి నేత కొంపెల్లి నరేష్.

**సికింద్రాబాద్,తెలంగాణ చౌరస్తా:**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా దిందా గ్రామానికి చెందిన పోడు రైతుల అక్రమ అరెస్టులను అడ్డుకున్న బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరియు ఇతర నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తు ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బీఆర్ఎస్ వి,బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వి నేత కొంపెల్లి నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పోడు రైతులకు పట్టాలిస్తానని చెప్పి మోసం చేసిందన్నారు. పైగా పోడు భూములకు పట్టాలు ఇవ్వాలంటూ రోడ్డెక్కిన రైతన్నలకు మద్దతు తెలపడమే బీఆర్ఎస్ నాయకులు చేసిన తప్పా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతుల చేతులకు బేడీలు వేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజాస్వామ్యంగా నిరసన తెలియజేస్తే అక్రమంగా అరెస్టులు చేయడమే ఇందిరమ్మ రాజ్యమా? అని అన్నారు. కౌటాలా పోలీసు స్టేషన్ లో నిర్బంధించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సహా బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు నరేష్. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వి నాయకులు కేశవ్ ,అరుణ,పద్మ ,సరితా, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలు ఉదయం 9 గంటలకే ప్రారంభించాలి

- విద్యార్థులకు,టీచర్స్, పేరెంట్స్ కు సౌలభ్యం.
- విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్.

**సికింద్రాబాద్,తెలంగాణ చౌరస్తా:**

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు అన్ని 9 గంటలకు ప్రారంభమవుతున్నాయి. కానీ ప్రైవేట్ పాఠశాలలు మరియు గురుకులాల్లో మాత్రం 8గంటలకే ప్రారంభం అవుతున్నాయని విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ అన్నారు.దీని వలన ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉదయం ఐదు గంటల నుంచి కష్టపడాల్సి వస్తుందని, పిల్లలకు నిద్రలు కూడా సరిగ్గా ఉండట్లేదని అన్నారు. గురుకులాలలో కొత్తగా వచ్చిన విద్యార్థులు ఎక్కువగా ఉండటం, ఇరుకు గదుల వల్ల విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. గురుకులాల్లో ఉపాధ్యాయులు కూడా దూర ప్రాంతాల నుంచి ప్రయాణం చేసే క్రమంలో ప్రాణాలే పోగొట్టుకుంటున్నారని పలు సంఘటనలు గుర్తు చేశారు. పాఠశాలలు ఎన్ని గంటలకు వస్తా మొదలు కావడం వలన విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఈ పరిస్థితిని ప్రభుత్వం నియంత్రించాలని, తక్షణమే గురుకుల మరియు ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలల వలె ఉదయం 9 గంటలకు స్కూలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## స్వాతంత్ర్య ఫలాలు అందరికి చేరేదాకా కృషి

- రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
- మాజీ సీఎం కేసీఆర్

**తెలంగాణ చౌరస్తా స్టేట్ బ్యూరో:**

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు మాజీ సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. పరాయి పాలన నుండి దాస్య శృంఖలాలను తెంచుకుని, స్వేచ్ఛా వాయువులతో భరతమాత స్వయంపాలన దిశగా అడుగులేసి, నేటికి 79 ఏండ్లు గడిచినాయని ఈ సందర్భంగా కేసీఆర్ పేర్కొన్నారు. త్యాగనిరతితో ఎందరో అమర వీరులు, దేశ భక్తులు చేసిన ఆత్మార్పణలు మహోన్నతమైనవని కేసీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన బలిదానాలు, త్యాగాల చరిత్రను కేసీఆర్ స్మరించుకున్నారు. స్వాతంత్ర్య ఫలాలు చివరి గడపకు చేరే దాకా కృషి కొనసాగాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సమరాన్ని నిరాయుధ శాంతియుత పద్ధతిలో నడిపించిన మహాత్మాగాంధీ అహింసా పద్ధతిలో నడిచిన దేశ స్వాతంత్ర్య పోరాట కార్యాచరణ స్ఫూర్తి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో ఇమిడివున్నదని తెలిపారు.

## ఏఐయుకేఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి

**మహబూబ్ నగర్,తెలంగాణ చౌరస్తా:**

అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆగస్టు 25,26లలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంగా జరుగు రాష్ట ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐయుకెఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొండనర్సింలు అధ్యక్షతన నారాయణపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో పోస్టర్ ను ఆవిష్కరించారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి,సిపిఐ ఎంఎల్ మాస్ లైవ్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందన్నారు. ఈ ఖరీఫ్ కు కేంద్రం ప్రకటించిన కనీసం మద్దతు ధరలు ఆశాజనకంగా లేవని,రైతు ఒక్క వరి క్వింటాల్ మీదనే 1366 నష్టపోతున్నాడన్నారు.పత్తి క్వింటాల్ కు 8290 రూపాయలు రైతు నష్టపోతున్నాడు అన్నారు.అన్నీ పంటల పరిస్థితి ఇదే.




వ్యవసాయంలో రైతుకు లాభం లేదు కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా రాలేని పరిస్థితులలో రైతులు రుణగ్రస్తులవుతున్నారు.ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత 30 సంవత్సరాల నుండి అనుసరిస్తున్న ప్రపంచీకరణల విధానాలు,కార్పొరేట్ వర్గాల అనుకూల విధానాల దుష్ఫలితమేనన్నారు. రైతు ఆత్మహత్యలు పెరుగుతాయి రైతు వ్యవసాయాన్ని వీడేలాచేస్తాయి కనుక సాగు సమస్యల పరిష్కారానికి,రైతు రక్షణకై కేంద్ర,రాష్ట్ర పాలకుల రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతాంగం సమైక్యంగా చైతన్యతంగా పోరాడాల్సిన అవసరం ఉంది కాబట్టి అఖిలభారత ఐక్య రైతు సంఘం స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర ఖర్చులు ప్రతిపాదికన అన్ని పంటలకు కనీస మద్దతు ధరలు నిర్ణయించి,చట్టం చేయాలని రైతు వ్యతిరేక మూడు చట్టాలను రద్దు చేయాలని కార్పొరేటు అనుకూల మైకంలో ఉన్న మోడీ ప్రభుత్వం మరో రూపంలో తీసుకున్న జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతాంగాన్ని సమీకరించి చైతన్యపరచి పోరాడుతుందన్నారు. ఆగస్టు 25న మధ్యాహ్నం 12 గంటలకు ఇండస్ట్రియల్ ఏరియా నుండి (మెట్టుగడ్డ) రైతాంగ ప్రదర్శన, మూడు గంటలకు బాయ్స్ కాలేజ్ గ్రౌండ్లో బహిరంగ సభ ఉంటుంది.దీనికి రైతులు,రైతు అభిమానులు,ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ,ఎ.నరసింహ,చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కెంచే నారాయణ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్,వెంకట్ రాములు,హాజీ మలాంగ్,చెన్నప్ప,అరుణోదయ జిల్లా కార్యదర్శి అంజి,పి వై ఎల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని వదలని వాన

**తరువాయి భాగం**

మృతి చెందారు. వాగులో స్థానికులు గాలించగా మృతదేహం లభ్యమైంది. భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం ఓడితలలో భారీ వర్షాలకు పత్తి చేలు నీటమునిగాయి. కమలాపూర్, ఆముదాలపల్లిలో వరద రాకతో పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. నష్టం అంచనా వేసి పరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు. ఇటీవల వర్షాలకు వరదగుప్పిట్లో చిక్కుకున్న భూపాలపల్లి ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రి, గొల్ల బుద్దారం పాఠశాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఆసుపత్రి, బడి అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని యంత్రాంగాన్ని ఆదేశించారు. చికెన్ పల్లిలో ముంపు బాధితులను పరామర్శించి శాశ్వత పరిష్కారం చూపడమే కాకుండా ఇందిరమ్మ ఇళ్లు అందించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లి వద్ద వాగు ఉద్ధృతికి ఐటీ పార్కుకు వెళ్లే రహదారి కోతకు గురైంది. ఆ మార్గంలో వెళ్తున్న ఓ కంపెనీకి చెందిన బస్సు గుంతలో పడింది. గాయపడ్డ పలువురు సిబ్బందిని ఆసుపత్రికి తరలించారు. అడ్డాకుల మండలంలో తిమ్మక్కవాగు ఉద్ధృతికి రాకపోకలు నిలిచిపోయాయి. బలిదుపల్లి కన్మనూరు గ్రామాల మధ్య ఇదే పరిస్థితి నెలకొంది. మిడ్జిల్ మండలంలో దుందుభి వాగు ఉద్ధృతికి ప్రవహిస్తోంది. వనపర్తి జిల్లాలో వాగుల ఉద్ధృతికి గోపాల్ పేట చెన్నూరు మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ పరిధిలో వరద ప్రభావిత ప్రాంతాలను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి అధికారులతో





కలిసి పరిశీలించారు. రామయ్యబౌలి, అప్పన్నపల్లి, ఎదిర, దివిటిపల్లిలలో ముంపు బాధితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వరద నీరు సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను ఆదేశించారు. దివిటిపల్లి సమీపంలోని కోతకు గురైన ఐటి పార్క్ రహదారిని పరిశీలించారు. దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించి బాధిత కర్షకులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని అటవీ ప్రాంతాల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పలుచోట్ల వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. జిల్లాలో హెచ్చరికలు జారీ చేసిన అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొమురం భీం ప్రాజెక్టులో వరద భారీగా వచ్చి చేరుతుంది. అధికారులు ఐదు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలారు.

వికారాబాద్ జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చాలా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ధారూర్ మండలం గురుదొట్ల చెరువు కట్టకు గండి పడింది. కోటపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరద చేరగా నిండుకుండలా మారింది. ప్రాజెక్టు నుంచి అలుగు పారటంతో చుట్టుపక్కల గ్రామలకు రాకపోకలు నిలిచిపోయాయి. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం దేవరంపల్లి వద్ద ఈసీ వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. భారీ వర్షాల కారణంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. టేకులపల్లి మండలం కోయగూడెం ఉపరితల గనిలో 12 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కల్గింది. గనిలోని వరదను మోటార్ల సహాయంతో బయటకు తోడుతున్నారు.

సాధారణ స్థాయిలోనే మున్నేరు

ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలకు గురువారం సెలవు ప్రకటించారు. పలుచోట్ల వాగులు వంకలు ఉప్పొంగి రహదారులపై రాకపోకలు నిలిచిపోయాయి. పాలేరు రిజర్వాయర్‌లోకి గరిష్ట నీటిమట్టానికి మించి నీరు చేరుతోంది. రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 23 అడుగులు కాగా, ప్రస్తుతం 23.45 అడుగుల నీరు ఉంది. 9990 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా అంతే మొత్తం బయటకు వదులుతున్నారు. వైరా రిజర్వాయర్ నీటిమట్టం 18.3 అడుగులకుగాను 18.9 అడుగుల వరకు నిల్వ ఉంది. 1840 క్యూసెక్కుల నీరు నిలకడగా వచ్చి చేరుతుండగా ఆ నీటినంతా విడుదల చేస్తున్నారు. చెరువులు అలుగుబారుతున్నాయి. ఆకేరు, మున్నేరు పరివాహక ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసినా మున్నేరులో ప్రవాహ ఉధృతి తక్కువగానే ఉండటంతో ముంపు ప్రాంతం ఊరట చెందింది. మున్నేరులో 16 అడుగులకు నీరు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు.

### జంట జలాశయాలు

హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌కు భారీగా వరద నీరు వస్తుండటంతో గురువారం హిమాయత్‌సాగర్ రిజర్వాయర్ 10 గేట్లను జలమండలి అధికారులు ఎత్తారు. 10 గేట్లను నాలుగు అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం హిమాయత్‌సాగర్‌కు 19000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. 12046 క్యూసెక్కుల అవుట్ ఫ్లో ఉంది. మరోవైపు ఉస్మాన్‌సాగర్ (గండిపేట్) రిజర్వాయర్‌కు 2800 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. రిజర్వాయర్ మొత్తం సామర్థ్యం 3.9 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 2.919 టీఎంసీలు ఉంది. పూర్తి స్థాయి నీటి మట్టం 1790 అడుగులు కాగా.. ప్రస్తుతం 1785.50 అడుగులు ఉంది. జలాశయాల గేట్లు ఎత్తినందున పరివాహక ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిపాలనా యంత్రాంగాలు, హైడ్రా, జీహెచ్ఎంసీ, పోలీసు అధికారులతో సమన్వయంతో వ్యవహరించాలని జలమండలి అధికారులను జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి ఆదేశించారు.












# వర్షాల ఎఫెక్ట్



రాష్ట్రంలోని పలుజిల్లాలు కుండపోత వర్షా లకు అతలాకుతలమయ్యాయి. వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. చెరువులు అలుగు పారుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు ఇంకా వరద ముంపులోనే ఉన్నాయి. ప్రభావం ఎక్కుగా ఉన్నచోట్ల బాధితులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. వరద తీవ్రత దృష్ట్యా అధికారులు సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టారు. వారం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షా లకు ఉమ్మడి నల్గొండ జిల్లా వణికిపోతోంది. సూర్యాపేట జిల్లాలో చెరువులు ఉప్పొంగి సమీప గ్రామాల ప్రజలను ముంచెత్తుతున్నాయి.



























## సూపర్ హీరో తేజ సజ్జా 'మిరాయ్' హిందీ రైట్స్ సొంతం చేసుకున్న కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్స్

హనుమాన్ సంచలన విజయంతో దేశవ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న సూపర్ హీరో తేజ సజ్జా, ఇప్పుడు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'మిరాయ్'లో సూపర్ యోధగా అలరించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న మిరాయ్ ఈ సంవత్సరం బిగ్గెస్ట్ సినిమాటిక్ ఈవెంట్‌లలో ఒకటిగా మారనుంది. ఉత్సాహాన్ని మరింత పెంచుతూ బాలీవుడ్ లీడింగ్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ 'మిరాయ్' లోకి వచ్చారు. తన ప్రతిష్టాత్మక బ్యానర్ ధర్మ ప్రొడక్షన్స్, మిరాయ్ హిందీ థియేట్రికల్ డిస్ట్రిబ్యూషన్ రైట్స్ సొంతం చేసుకుంది. మిరాయ్ నార్త్ లో మ్యాసివ్ గా రిలీజ్ కానుంది. బాహుబలి, దేవర వంటి తెలుగు బ్లాక్‌బస్టర్‌లతో ధర్మ ప్రొడక్షన్స్ కు సక్సెస్ ఫుల్ ట్రాక్ రికార్డ్ వుంది. ఈ కొలాబరేషన్ మిరాయ్ పై మరింత ఎక్సయిట్మెంట్ పెంచింది.



## మృణాల్ బ్యాడ్ టైం మరీ ఇంతలానా..?

బాలీవుడ్, టాలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తున్న మృణాల్ ఠాకూర్ కి ప్రస్తుతం బ్యాడ్ టైం నడుస్తుందని చెప్పొచ్చు. తెలుగులో సీతారామం హిట్ తో అదరగొట్టిన అమ్మడు హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ సినిమాల్లో నటించింది. ప్రస్తుతం డెకాయిట్ సినిమా చేస్తుంది మృణాల్. ఓ పక్క బాలీవుడ్ లో స్టార్ క్రేజ్ కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఈమధ్యనే సన్ ఆఫ్ సర్దార్ 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది మృణాల్ ఠాకూర్. మృణాల్ ఠాకూర్ ఓల్డ్ వీడియో.. ఐతే ఈ సినిమా ఆశించిన రేంజ్ లో ఆడియన్స్ నుంచి రెస్పాన్స్ తెచ్చుకోలేదు. ఇది చాలదు అన్నట్టుగా మృణాల్ ఠాకూర్ ఓల్డ్ వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆమె కుంకుమ భాగ్య సీరియల్ టైం లో తన కో యాక్టర్ అర్జిత్ తనేజాతో మృణాల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో దర్శనమిస్తున్నాయి. అతను ఫిజల్లీ ఫిట్ కాబట్టి బిపాసా బసు అంటే ఇష్టమని అంటాడు. ఐతే వెళ్లి ఆమెనే పెళ్లి చేసుకో.. ఆమె కన్నా నేనే బాగుంటా అన్న విధంగా మృణాల్ ఠాకూర్ మాట్లాడింది. ఐతే అది ఆ సీరియల్ టైం లో ఏదో క్యాజువల్ గా ఆమె అన్నది. దానికి అప్పటి వీడియోని ఇప్పుడు ట్రెండ్ చేస్తూ మృణాల్ మీద ఎటాక్ చేస్తున్నారు నెటిజెన్లు. సౌత్ లో కాస్త క్రేజ్ రాగానే ఆమె సీనియర్స్ కి రెస్పెక్ట్ ఇవ్వట్లేదని అంటున్నారు. ఐతే ఈ విషయంలో మృణాల్ ఠాకూర్ ఎలా స్పందించినా కూడా విషయం పెద్దదిగా మారే ఛాన్స్ ఉంటుంది. మృణాల్ టాలీవుడ్ ఆఫర్లు.. అసలే కెరీర్ లో ఫ్లాపులతో కన్ ఫ్యూజన్ లో ఉన్న మృణాల్ కి మళ్లీ ఈ కొత్త హెడేక్ వచ్చి పడింది. మృణాల్ ఎప్పుడో కెరీర్ స్టార్టింగ్ లో చేసిన కామెంట్స్ ని ఇప్పుడు వైరల్ చేస్తూ ఆమెను టార్గెట్ చేస్తున్నారు బిపాసా ఫ్యాన్స్. ఐతే ఈ మొత్తం విషయం చూస్తుంటే మృణాల్ బ్యాడ్ టైం నడుస్తుందని చెప్పడంలో సందేహం లేదు. తెలుగులో డెకాయిట్ తప్ప మరో సినిమా లేదు. కాస్త కూస్తో క్రేజ్ ఉన్న టాలీవుడ్ లోనే అమ్మడికి పెద్దగా ఆఫర్లు రావట్లేదు. బాలీవుడ్ లో అమ్మడు చేస్తున్న సినిమాలేవి ఆకట్టుకోవట్లేదు. అందుకే తనకు పాపులారిటీ ఉన్న తెలుగులోనే ప్రయత్నాలు చేయాలని చూస్తుంది అమ్మడు. తెలుగులో మరో హిట్ పడితే మాత్రం మృణాల్ ఠాకూర్ మళ్లీ ఇక్కడ హడావిడి చేసే ఛాన్స్ ఉంటుంది.



## సమంత చేతిలో స్టార్ ఆఫర్స్.. నిజమేనా..?

సౌత్ స్టార్ హీరోయిన్ సమంత మళ్లీ బిజీ అవ్వబోతుంది. సమంత మొన్నటిదాకా మయోసైటిస్ వల్ల బాధపడింది. దాని నుంచి పూర్తిగా కోలుకుని ఇప్పుడు మళ్లీ సినిమాలకు బిజీ అవుతుంది. ఈమధ్యనే బాలీవుడ్ లో సిటాడెల్ వెబ్ సీరీస్ చేసింది సమంత. తెలుగులో తన ప్రొడక్షన్ లో శుభం అంటూ ఓ సినిమా చేసింది అమ్మడు. అందులో కూడా సమంత క్యామియో రోల్ కూడా చేసింది. ఐతే సమంత తెలుగు సినిమా ఎప్పుడు చేస్తుంది. స్టార్ ఛాన్స్ లు రావట్లేదా అంటూ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. లేటెస్ట్ గా ఒక అప్డేట్ సమంత ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. సమంత గ్లోబల్ స్టార్ రాం చరణ్ తో ఆడిపాడుతుందట. రామ్ చరణ్ చేస్తున్న పెద్ది సినిమాలో సమంత స్పెషల్ సాంగ్ చేస్తున్నట్టు తెలుస్తుంది. పుష్ప సినిమాలో సమంత ఉ అంటావా సాంగ్ తో ఊపు ఊపేసింది. ఇప్పుడు మళ్లీ పెద్ది కోసం అలాంటి ఒక స్పెషల్ ఐటెమ్ కు రెడీ అవుతుందని తెలుస్తుంది. మరోపక్క సమంత కర్తీతో కలిసి సినిమా చేస్తుందని టాక్. కార్తి ఖైదీ 2 లో కూడా సమంత హీరోయిన్ గా నటించే అవకాశాలు ఉన్నాయట. లోకేష్ కనకరాజ్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఖైదీ సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఆ సినిమాలో కార్తికి హీరోయిన్ లేదే అన్న భావన కూడా రాకుండా చేశాడు లోకేష్. ఇక ఇప్పుడు ఖైదీ 2 సిద్ధం చేయబోతున్నారు. ఈ సినిమాలో కార్తి సరసన సమంత హీరోయిన్ గా నటిస్తుందట దాదాపు ఈ రెండు ఆఫర్లకు సమంత ఓకే చెప్పేసిందట. అఫీషియల్ గా అనౌన్స్ చేయడమే లేట్ అని తెలుస్తుంది. సమంత మళ్లీ టాలీవుడ్, కోలీవుడ్ లో బిజీ అయితే మాత్రం మిగతా హీరోయిన్స్ కి టఫ్ ఫైట్ ఇస్తుందని చెప్పొచ్చు. తెలుగులో విజయ్ దేవరకొండతో ఖుషి తర్వాత మరో సినిమా చేయలేదు అమ్మడు. ఐతే తన ఓన్ ప్రొడక్షన్ ట్రాలాలా మూవీస్ బ్యానర్ లోనే సమంత ప్రస్తుతం మా ఇంటి బంగారం సినిమా చేస్తుంది. ఆ సినిమా షూటింగ్ అప్డేట్ మాత్రం బయటకు రావట్లేదు. సమంత కేవలం హిందీ సినిమాలే అక్కడ సీరీస్ లే చేస్తుంది అనుకుంటున్న ఫ్యాన్స్ కి ఆమె చరణ్, కార్తి సినిమాలు సైన్ చేసిందన్న విషయం తెలిసి సూపర్ హ్యాపీ అవుతున్నారు. తప్పకుండా ఈ సినిమాలు సమంతని మళ్లీ ఫాంలోకి తెస్తాయని చెప్పొచ్చు.